గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



జంతు జనన నియంత్రణ కేంద్రంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, మార్చి 10: గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సోమవారం శ్రీకారం చుట్టారు. సిద్ధాయపల్లి నుంచి నల్ల గుట్ట తండా మీదుగా బైపాస్ రోడ్డు వరకు రూ.2కోట్ల50ల క్షతో బీటీ రోడ్డు, భూత్పూర్ శివారులోని కస్తుర్బా పాఠశాల ప్రాంతంలో జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని ప్రారం భించారు. అదేవిధంగా వాల్యతండా నుంచి కరి మెవరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.15లక్షలతో జంతు జనన నియంత్రణ సెంటర్ ద్వారా కుక్కలు, పందులకు శస్త్ర చికిత్సలను నిర్వ హించి సంతానం ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, ఏఈ వినోద్, కాంగ్రెస్ పార్టీ మండలా ధ్యక్షుడు కేశిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పట్టణా ధ్య క్షుడు నవీన్, నాయకులు విజ య్‌గౌడ్, ఆనంద్, బోరింగ్ నర్సిం హులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇల్లు

దేవరకద్ర, మార్చి 10: గ్రామాలల్లో అర్హులైన ప్రతి లబ్ధిదారుడి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మీన్గోనిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు.

సీసీరోడ్డుకు భూమిపూజ

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), మార్చి 10: చిన్నచింతకుంట మండలం దమగ్నా పుల్‌లో నూతనంగా సీసీరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే జీఎమ్మార్ హాజరై భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అలాగే పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

● నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

మరికల్, మార్చి 10: ప్రజలకు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా ఇచ్చి తీరు తామని, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను విడుతల వారిగా అందజేస్తామని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పల్లెగడ్డలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆమె భూమి పూజచేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరు తామన్నారు. ప్రతి గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇంటింటికీ ఉచిత విద్యుత్ సౌకర్యం రూ.500లకే సిలిండర్, రైతు భోసా, రైతుబంధు తదితర పథకాలు అందజేసినట్లు చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో కొండన్న, ఎంపీవో పావని, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, నాయకులు సూర్య మోహన్, వెంకట్‌రాం రెడ్డి, వీరన్న, రాయుడు, విజయ్‌కుమార్, హరిశ్‌కుమార్, గోవర్ధన్, సత్యన్న పాల్గొన్నారు.

అన్నివార్డుల్లో సమానంగా పనులు చేపట్టాలి

● మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు మండిపాటు

సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కమిషనర్

జడ్చర్లటౌన్, మార్చి 10: మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కౌన్సిలర్లు సూచించారు. జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత అధ్యక్షతన సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వ్రు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. మున్సిపల్ కమిషనర్ తోపాటు ఇతర సిబ్బంది కౌన్సిలర్ల సూచనలను పట్టిం చుకోవడంలేదని మండిపడ్డారు. వార్డుల్లో సమస్యల గురించి మాట్లాడితే అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. పట్టణం నడి బొడ్డున జాతీయ రహదారి విస్తరణ పనులు నత్తనడకన కొనసా గుతున్నాయని, పట్టణ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, తొందరగా పనులు జరిగేందుకు సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలి పించి సమావేశాన్ని నిర్వహించాలని కౌన్సిలర్ రఘురాం గౌడ్‌సూచించారు. అలాగే తొందరగా ఏబీసీ సెంటర్‌ను ప్రారంభించాలని కోరారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు సూచించారు. అన్నివార్డులకు పార్టీలకతీతంగా అభివృద్ధి పనులకు నిధులు కేటా యించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ సివిల్ వర్క్స్, ఇతరత్రా పనులకు సంబంధించిన 38అంశాలను చర్చించి ఆమోదించారు. కార్య క్రమంలో వైస్‌చైర్‌పర్సన్ సారిక, కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరి ష్కారం

● తాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి

● కలెక్టర్ విజయేందిరబోయి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 10: ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్ట రేట్‌లో నిర్వ హించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ మండలాలు, ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, వినతులు, ఫిర్యాదులను అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, సంబంధిత అధికారులతో కలిసి స్వీకరించారు. మొత్తం 82 ఫిర్యాదులు అందాయి. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడారు. మండలాల వారీగా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించారు. గ్రామాల్లో తాగు నీరు, విద్యుత్ సర ఫూపై అధికారులు దృష్టిసారించాలని సూచించారు. పంటలు ఎండిపోకుండా రెవెన్యూ, వ్యవ సాయ, ఇరి గేషన్ అధికారులు సంయుక్తంగా కలిసి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో కలె క్ట ఢే ఏవో శంకర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పాలమూరుకు రీజనల్ ఫుడ్ లేబరేటరీ

జిల్లాలో నూతనంగా రీజనల్ ఫుడ్ లేబ ఢేరీ, ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ వెహికల్ రాబో తోదని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఆహార సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల విద్యాలయాల్లో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ ద్వారా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అఫీసర్ మనోజ్, డీఈవో ప్రవీణ్‌కుమార్, అడిషనల్ డీఎం హెచ్‌వో శశికాంత్, ఐసీడీఎస్ అధికారిణి జరీనా బేగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సాగునీటికి ఇబ్బందులుండొద్దు

పంటల సాగునీటి సర ఫూలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సర ఫూ లశాఖ మంత్రి ఉత్త మ్‌కుమార్ డ్డి సూచించారు. సోమవారం

జిల్లా వివరాలు నివేదిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి, జిల్లా అధికారులు

ఆయన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి కలెక్టర్ విజయేందిర బోయి, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమస్యలు తలెత్తకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ విజ యేంది రబోయి మాట్లాడుతూ.. యాసం గిలో సాగునీరు సమస్యతో పంటలు ఎండి పోకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, మార్చి 10: జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 అమలుపై సమావేశం నిర్వహించి మాట్లాడారు.. జిల్లాలో లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘూ పెడుతూ లింగ నిర్ధారణ తెలిపే కేంద్రాలపై పీసీపీఎన్‌డీటీ యాక్ట్ 1994 ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. డీఎం హెచ్‌వో సౌభాగ్యలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా ఐదు స్కానింగ్ కేంద్రాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగా అనుమతి ఇచ్చామని, వాటిలో ఒకటి ప్రభుత్వ, నాలుగు ప్రైవేట్ కేంద్రాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, ఎంహెచ్ఎన్ పీవో శైలజ, సఖీ కేంద్రం ఏవో క్రాంతిరేఖ, ఎంపీహె చ్ఓవో గోవిందరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు మెరుగుపర్చాలి

జిల్లా ప్రభుత్వ దవా ఖానలో వైద్య సేవలను మరింత మెరు గపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జనరల్ దవాఖాన సమన్వయకర్తగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్ ఇటీవలే బాధ్యతలు చేపట్ట డంతో కలెక్టర్ సోమవారం జిల్లా దవాఖానను సందర్శించారు. ఇకనుంచి మెడికల్ కళాశాలతో పాటు జిల్లా దవాఖాన పర్యవేక్షణ చేయాలని రాంకిషన్‌కు సూచించారు. రాంకిషన్ మాట్లాడుతూ.. జిల్లా ఆసుపత్రి, చిన్న పిల్లల ఆసుపత్రి కలిపి 20మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తు న్నారని, అదనంగా అవసరమైతే తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఒక జూనియర్, సీనియర్ అసిస్టెంట్‌లు అవస రమన్నారు. కార్యక్రమంలో వైద్యులు మల్లికార్జున్, మోహన్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో 15దరఖాస్తులు

పట్టణంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన

వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజావా ణిలో మొత్తం 15 దర ఖాస్తులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తులను ప్రజావాణిలో సమర్పించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, బెన్‌షాలం అర్జీలను స్వీకరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. దర ఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ గరిమానరుల, ఆర్డీవో రాంచందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముడా అభివృద్ధికి సమిష్టిగా ముందుకు సాగుదాం

● ఎమ్మెల్యేలు యెన్నం, అనిరుధ్‌రెడ్డి, జీఎమ్మార్, పర్ణికారెడ్డి

● సాదాసీదాగా ముడా సాధారణ సమావేశం

● నిధులు తక్కువుంటే ప్రతిపాదనలు ఎక్కువెలా ఇస్తారని నిలదీత

● కలెక్టర్ పేరు చెప్పి నీళ్లు నమిలిన ముడా వైస్‌చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి

ప్రతిపాదనలు వివరిస్తున్న కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

మహ బూబ్‌నగర్ కలెక్ట ఢే, మార్చి 10: ముడా అభివృద్ధికి సమన్వయంతో సమిష్టిగా ముందుకు సాగుదామని మహ బూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, నారాయణపేట ఎమ్మె ల్యేలు యెన్నం శ్రీనివా స్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, మధుసూదన్ డ్డి, పర్ణిక డ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సాధారణ సమావేశం ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్ అధ్య క్షతన శుక్రవారం ముడా కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి మహబూ బ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, నారాయణపేట ఎమ్మె ల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముడా పరిధిలోని నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల్లో చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలు, బడ్జెట్ కేటాయింపు, పనుల నిర్వహణపై సమీక్షించారు. దేవరకద్ర, జడ్చర్ల, నారాయణపేట ఎమ్మెల్యేలు నియోజకవర్గాల వారీగా పనుల ప్రతిపాదనలు, బడ్జెట్ కేటా యింపులపై అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మా మధ్య విభేదాలు సృష్టిం చొద్దని హితవు పలికారు. 40:30:30 రేషియో ప్రకారం బడ్జెట్ కేటాయింపులు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బడ్జెట్ కంటే ఎక్కువగా ప్రతిపాదనలు ఎందుకని ప్రశ్నించారు. పద్ధతి ప్రకారం చేస్తే మాకేం పంచాయతీ ఉండదు కదా.! అని మహబూ బ్‌నగర్ నగర పాలక కమిషనర్, ముడా వైస్ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డికి సూచించారు. మహ బూబ్‌నగర్ తప్పా.. బయట ఏమీ ఇవ్వలే! ఇవ్వాలనే ఆలోచన కూడా చేయలే.? అంటూ మండిపడ్డారు. ముడా పరిధిలో రూ.32కోట్లుంటే బడ్జెట్ ఎక్కువగా ఎట్లా పెట్టారని నిలదీశారు. దీంతో కమిషనర్ కలెక్టర్ మేడం చెప్పారంటూ నీళ్లు నమిలారు. పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముడా పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల్లో వేగం పెరగాలంటే నియోజకవర్గానికి ఇద్దరు డీఈలు, ఒక ఏఈ ఉండాలని అప్పుడే పనుల పర్యవేక్షణ సుల భతరం అవుతుందన్నారు. ఈ విషయంపై ప్రభుత్వానికి నివేదిస్తామని ఎమ్మె ల్యేలు హామీ ఇచ్చారు.

నియోజకవర్గాల వారీగా బడ్జెట్ ప్రతిపాదనలు

మహ బూబ్‌నగర్ నియోజకవర్గంలో రూ.14.05 కోట్ల తోపాటు మహబూ బ్‌నగర్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం, పార్కులు అభివృద్ధికి అంటూ రూ.3.30 కోట్లు, మొత్తం రూ.17.35 కోట్ల పనులకు ప్రతిపాదనలు చేస్తూ బడ్జెట్ కేటా యించారు. జడ్చర్ల నియోజకవర్గం పరిధిలో రూ.8.19కోట్లు, దేవరకద్ర నియోజకవర్గంలో రూ8.21కోట్లు, నారాయణపేట నియోజకవర్గంలో రూ.79.10ల క్షలు, పరిగి నియోజకవర్గంలో రూ.75లక్షలు కేటా యించారు. సమావే శంలో డిప్యూటీ ఈఈ మల్లేశ్, అకౌం టెంట్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

మీడియాకు నో ఎంట్రీ!

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, మార్చి 10: పాలమూరు నగరపాలక సంస్థ కమిషనర్, ముడా వైస్ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి తీరుపై సోమవారం నిర్వహించిన ముడా సాధారణ సమావేశంలో ప్రజాప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిని ధులు అసహనం వ్యక్తం చేశారు. ఉదయం 11గంటలకు సమావేశం ఉంటుందని సమాచారమివ్వగా.. మీడియా ప్రతినిధులు సకాలంలో హాజరయ్యారు. ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్ అరగంట ముందుగానే తన చాంబర్‌కు చేరుకున్నారు. జడ్చర్ల, దేవరకద్ర, నారాయణ పేట, మహబూ బ్‌నగర్ ఎమ్మెల్యేలు ఒకరి తర్వాత ఒకరు చేరుకుని చైర్మన్ చాంబర్‌లో కూర్చున్నారు. అనంతరం సమావేశం ప్రారంభంగా.. ముడా వైస్‌చైర్మన్ మీడియా ప్రతినిధులను ఫొటోలు తీసుకుని వెళ్లాలంటూ సైగలు చేయడం అక్కడున్న అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ విషయంపై పలు పత్రికల ప్రతినిధులు సమావేశానికి ఎందుకు పిలవాలని ప్నశ్నించారు. సమావేశం ఎంజెడా ఇవ్వాలని చైర్మన్‌ను కోరగా.. ఆయన సిబ్బంది ని పురమా యించారు. కమిషనర్ ఆదేశాల కోసం సిబ్బంది ఎదురు చూసి విధిలేని పరిస్థితుల్లో ఎంజెడా కాపీలను అందించడం విశేషం.

పంట పొలాల పరిశీలన

మాగనూరు, మార్చి 10: వరి పంటలకు భూగర్భజలాలు అడుగంటి చుక్క నీరు రాక పొలాలు బీటలు వారాయని.. మాగనూరు మండలం అడవిసత్యారం, కొల్పూరు, మందిపల్లి, పుంజ నూరులో కరెంటు కోతలు ఎక్కువై వరి పంటలు ఎండిపోతున్నాయని ఆదివారం నమస్తే తెలంగాణలో వచ్చిన కథనానికి విద్యుత్‌శాఖ అధికారులు సోమవారం స్పందించారు. ఈ సందర్భంగా అడవి సత్యారంలోని రైతు నర్సింహగౌడ్ పొలాన్ని విద్యుత్ ఏఈ గంగాధర్‌రావు, విజిలెన్స్ పోలీస్ కాని స్టేబుల్ వెంకట్ డ్డి సందర్శించి పంటలను పరి శీలించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ.. కొల్పూరు సబ్ స్టేషన్‌లో నుంచి విద్యుత్ సరఫరా కరెక్టుగానే వస్తుందని, భూగర్భ జలాలు అడుగం టిపోవడంతో రైతుల పొలాలు ఎండుకపోతున్నాయని నమస్తే తెలంగాణకు చెప్పు కొచ్చారు. కార్యక్రమంలో రైతులు, విద్యుత్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలమూరు విద్యానిధికి మైహోం గ్రూప్స్ చేయూత

● రూ.10 లక్షల భారీ విరాళం

● కలెక్టర్ చెక్కు అందజేసిన సంస్థ ప్రతినిధి శ్రీనివాస్

కలెక్టర్ విజయేందిరబోయికి రూ.10లక్షల చెక్కు అందజేస్తున్న మైహోం గ్రూప్స్ సంస్థ ప్రతినిధి శ్రీనివాస్

మహ బూబ్‌నగర్ కలెక్ట ఢే, మార్చి 10 : మహ బూబ్‌నగర్ విద్యానిధికి రూ.10 లక్షలు భారీ విరా ళాన్ని మై హోం గ్రూప్స్ సంస్థ ప్రకటించింది. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్ట ఢేలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కలెక్టర్ విజయేందిర బోయికి ఆ సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ చింతం విరాళం చెక్కును అందజేశారు. మహ బూబ్‌నగర్ విద్యానిధికి జిల్లావాసి, మైహోం అధినేత జూపల్లి రామేశ్వర్‌రావు, వారి కుటుంబ సభ్యులు తమవంతుగా విరాళం అందిం చిం అభినంద నీయమని కలెక్టర్ అన్నారు. ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ ఈ ఏడాది జనవరిలో ప్రారంభించిన విద్యానిధి కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే నాలు గేండ్లలో రూ.10 కోట్లు సమ కూర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం ఈ నధిని ఖర్చు చేస్తామన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి శిక్షణా తరగతులను ప్రారంభించినట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సిం హాడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరా జ్ఖాద్రీ, సీజే బెనహర్, నాయకులు పాల్గొన్నారు.

పదోన్నతితో మరింత బాధ్యత: ఎస్పీ

నారాయణపేట, మార్చి 10: పదోన్నతి ఉత్సాహంతోపాటు బాధ్యతను పెంచుతుందని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఏఆర్ఎస్సైగా పనిచేస్తున్న మద్దయ్య ఆర్ఎ స్సైగా పదోన్నతి పొంది నారాయణపేటకు బదిలీ అయ్యారు. సోమవారం మద్దయ్య ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మద్దయ్యకు రెండు స్టార్లను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజావాణిలో ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 9 ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ వాటిని చట్టప్రకారం పరి శీంచి పరిష్కరించాలని ఫోన్‌లో సంబంధిత సీఐలు, ఎస్సైలను ఆదేశించారు.

మైనర్లను పనుల్లో పెట్టుకోవద్దు

మక్తల్/మరికల్, మార్చి 10: బాలిక కార్మికులను పనిలో పెట్టుకుంటే యజమానులపై కఠిన చర్యలు తప్పవని నారాయణపేట లేబర్ ఆఫీసర్ మహేశ్ పేర్కొన్నారు. సోమవారం మక్తల్ మండలంలోని జ్లేర్, గుడిగండ్ల, మరికల్ సమీపంలో ఉన్న ఇటుక బట్టీలను లేబర్ ఆఫీసర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బట్టీల్లో పనిచేస్తున్న బాల కార్మికులను వారి ఆధీనంలోకి తీసు కొని నారాయణపేట సీడబ్ల్యూసీ ఎదుట హాజరుపర్చారు. తనిఖీల్లో భాగంగా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నర్సింహులు, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ విద్యారాణి, డీసీపీయూ కౌన్సిలర్ విజయ్, మరికల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు

● నిర్వాసితుల నిరాహారదీక్షకు మద్దతు

జడ్చర్లటౌన్, మార్చి10: ఉదండాపూర్ భూ నిర్వాసితుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు అన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పెంచి నిర్వాసితులందరికీ పరిహారం చెల్లించాలని కోరుతూ నిర్వాసితులు చేపడుతున్న రిలే నిరా హార దీక్షకు సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు మద్దతు పలికారు. సోమవారం మండలంలోని ఉదండా పుల్ ప్రాజెక్టు వద్ద కెళ్లి దీక్షా శిబిరాన్ని సందర్శించిన నిర్వాసితులతో మాట్లాడారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద నిర్వాసితులకు రూ.25లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 18ఏండ్లు నిండిన వారందరికీ ప్యామిలీ ప్యాకేజీతోపాటు 300 గజాల ఇంటి స్థలాన్ని కేటా యించాలన్నారు. నిర్వాసితులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల డిమాండ్లను పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్, చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని తలపెట్టి రైతులు, నిర్వాసితులను సమీకరించి పాదయాత్ర చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు దీప్లానాయక్, జగన్, మోహన్, సత్తయ్య, వెంకటయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, హబీబ్, అయ్యలప్ప, శంకర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు

రైతులను ముంచిన వరి సీడ్స్

మాగ నూర్, మార్చి 10: మాగనూర్ మండల కేంద్రానికి చెందిన జైపాల్‌రెడ్డి, వర్కూర్ రాజు, విష్ణు వర్ధన్‌రెడ్డి, వడ్వాట్‌కు చెందిన గోపాల్ దాదాపు 44ఎకరాలు నకిలీ వరి సీడ్స్‌తో తీవ్ర నష్టం జరి గిందని ఆందోళన చెందుతున్నారు. సీడ్స్‌లోపం వల్ల 35రోజుల్లో నాటు వేసినప్పటికీ పైరు పెరగ కుండానే 80రోజుల్లోనే వెన్ను రావడం, సగం పైరులో వెన్ను లేకపోవడంతో విత్తనాల లోపం తోనే ఇలా జరు గుతుందని ఏవోకు ఫిర్యాదు చేశారు. మక్తల్ పట్టణంలోని శ్రీ వెంక ట్వేర సీడ్స్ షాపులో ఆర్ఎన్ఆర్ విష్ణు, మహేంద్ర నిధి వరిసీడ్స్ కొను గోలు చేసినట్లు పేర్కొన్నారు. సీడ్స్ వల్ల జరి గిన నష్టానికి రైతులకు నష్టపరి హళం కంపెనీల నుంచి ఇప్పించాలని కోరుతున్నారు. ఫిర్యాదు చేసి దాదాపు 20రోజులు గడిచిన, పంటను పరిశీలిం చిం తప్పా అధికారులు రైతులకు న్యాయం చేయడంలో విఫలమయ్యారని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ఉన్న తాధికారులు చర్యలు తీసు కని జరి గిన నష్టానికి పరిహారం అదేవి ధంగా చూడాలని రైతులు వేడు కుంటున్నారు.

సాగునీటికి అన్నదమ్ముల గొడవ

మూసాపేట (అడ్డాకుల), మార్చి 10: సాగునీటికోసం తమ్ముడిపై అన్న దాడి చేసిన ఘటన మండలంలోని తిమ్మా యిపల్లిలో సోమవారం చోటుచేసుకున్నది. అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా.. గ్రామానికి చెందిన బాలకిష్టయ్య, రవి ఇద్దరూ అన్నదమ్ములు. అయితే ఒక రంటే మరొకరు అభిమానంతో ఉండేవారు. వారికి చేరి ఆర్ధ ఎకరం పొలం ఉంది. అందులో వరి పంట సాగుచేసినట్లు తెలిపారు. అందుకు ఒక బోరులో ఇద్దరూ వంతుల వారిగా బోరు నీరు పారించుకునే వారు. అయితే శనివారం అన్న బాలకిష్టయ్య వంతు ఉండగా అతను పారించుకున్నట్లు, ఆదివారం తమ్ముడు రవి వంతు ఉండగా అన్న తన పొలం ఇంకా పారలేదని, బోరు నీరవ్వక పోవడంతో తన పొలం పూర్తిగా ఎండిపోతుందని అన్నతో గొడవ పడినట్లు తెలిపారు. ఈ విషయంపై తన తమ్ముడు దాడి చేశాడని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ విషయంపై రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు.

సామాజిక చైతన్యమూర్తి సావిత్రీబాయి

మహబుబ్‌నగర్ అర్బన్, మార్చి 10: సావిత్రీబాయి ఫూలే సామా జిక చైతన్య మూర్తి అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పేర్కొన్నారు. దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి